E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

18 - 04 -2025 శుక్రవారం | పేజీలు–6 | హైదరాబాద్ | ekaburu.com

2లో



తెలంగాణ గ్రూప్1 నియామక ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

# ఫ్యూచర్ సిటీలో జపాన్ రూ.1000 కోట్ల పెట్టుబడి

- మారుబెనీ కంపెనీతో రూ.1000 కోట్ల పెట్టుబడి ఒప్పందం
- ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో నెక్స్ట్ జనరేషన్ పార్క్
- ఇలక్ట్రానిక్స్ నుంచి ఏరోస్పేస్ వరకు – మారుబెనీ విస్తృత వ్యాపారం
- 30 వేల ఉద్యోగ అవకాశాలు, రూ.5000 కోట్లకు పైగా పెట్టుబడులు
- జైకా ద్వారా మెట్రో రెండో దశకు రుణం – సీఎంతో ప్రతినిధుల చర్చ





**జైకా ప్రతినిధులతో రేవంత్ భేటీ**

జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ (జైకా) ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు నిధుల సమీకరణ కోసం చర్చించారు. మెట్రో రైలు రెండోదశ, మూసీ పునరుజ్జీవానికి ఆర్థికసాయం కోరారు. ఆర్ఆర్ఆర్ ఓఆర్ఆర్ రేడియల్ రోడ్ల అభివృద్ధికి జైకాను ఆర్థికసాయం కోరారు. మెట్రో రైలు రెండో దశకు రూ.11,693 కోట్ల రుణం కోరారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యో తరహాలో అభివృద్ధి చేయాలని చూస్తున్నట్లు సీఎం వారికి వివరించారు. ఆర్థిక సాయం పొందేందుకు కేంద్రాన్ని సంప్రదించాలని జైకా సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ సూచించారు.

**తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ కు చెందిన కంపెనీలు ముందుకు వచ్చాయి. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో పలు కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.జపాన్ కు చెందిన ప్రముఖ వ్యాపార దిగ్గజ మారుబెనీ కంపెనీ.. దాదాపు రూ.1000కోట్ల ప్రారంభ పెట్టుబడితో హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయనుంది. గురువారం (ఏప్రిల్ 17) టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు.**

**దశలవారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచస్థాయి నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు, అందుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డితో కంపెనీ ప్రతినిధులు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు ఈ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5వేల కోట్లకు పైగా పెట్టుబడులు రానున్నాయి.**

ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలల్లో మారుబేని కంపెనీ పెట్టుబడులు పెట్టనుంది. విదేశీ పెట్టుబడులు, స్కిల్ డెవలప్ మెంట్ , ఉపాధి అవకాశాల సృష్టించాలనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మారుబేని ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

**మారుబేని కంపెనీ గురించి..**

మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ మరియు మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.

మారుబేని కంపెనీ తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపటం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్క్ ఇదే. మారుబేని కంపెనీ ప్రాజెక్టుతో దాదాపు 30వేల మందికి ప్రత్యక్ష , పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.



## 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం

**ఈ కబురు:**

ఐటీ నాలెడ్జ్ హబ్ పై సచివాలయ వేదికగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , శ్రీధర్ బాబు లు అధికారులతో సమీక్షా సమావేశ నిర్వహించారు. పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాట్లపై చర్చించారు. ఐదు లక్షల మంది యువతకు ఉపాధి లభించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలని మంత్రుల సబ్ కమిటీ నిర్ణయం తీసుకున్నది. అంతేకాదు.. ఐటీ రంగంలో ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని కమిటీ నిర్ణయించింది. కాగా, ఐటీ నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన 450 ఎకరాల భూమిని గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన విషయం తెలిసిందే. వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూమి.. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు: కేటీఆర్

**మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలిపశువులవుతున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.**



**హైదరాబాద్:** ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ''బంగ్లా తరహాలో జనమే రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని పడగొడతారు. ఎంతో మంది నియంతలకు ప్రజలకు గుణపాఠం చెప్పారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. మళ్లీ 20 ఏళ్ల వరకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలి. సీఎం ఆర్థిక దోపిడీ, పర్యావరణ విధ్వంసంపై సిట్టింగ్ జడ్జి లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయాలి. మరొకరు సీఎం స్థానంలో ఉంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాజీనామా చేసేవారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా జనంలోకి వెళ్లాలి

మాటల వేట సీఎందే కానీ.. సీఎస్, అధికారులు బలవుతున్నారు. ఐఏఎస్, అటవీ అధికారుల వంతైంది.. ఇతర అధికారులూ జాగ్రత్తగా ఉండాలి. రేవంత్‌రెడ్డి సైన్యంలా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం. రేవంత్‌రెడ్డి ప్రైవేటు ముఠాలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ఎండగట్టింది.

భాజపాకు చిత్తశుద్ధి ఉందా? లేదా? అనే దానిపై నెలాఖరు వరకు ఎదురుచూస్తాం. నెలాఖరులో భారాస భేటీ తర్వాత కేంద్ర ప్రభుత్వ సంస్థల వద్దకు వెళ్తాం. ఆధారాలతో సహా వాటికి అందజేస్తాం. అప్పటికీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో భాజపాను ఎండగడతాం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని భాజపా కాపాడుతోందని చెప్పాల్సి వస్తుంది. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఆర్థిక దోపిడీ, పర్యావరణంపై దాడి విషయంపై ప్రధాని స్పందించాలి. స్పందించకపోతే ఆయనకు కూడా పాపంలో వాటా ఉందని భావించాల్సి వస్తుంది. చిత్తశుద్ధి ఉంటే రేవంత్‌రెడ్డి బయటకు రావాలి. ఫార్ములా ఈ రేసులో మంత్రిగా విధాన నిర్ణయాలు తీసుకున్నా అని చెప్పా.. అంతేకానీ అధికారులను బలి చేయలేదు. ఫార్ములా ఈ రేసులో అభ్యంతరం ఉంటే నేను బాధ్యత

## జేఈఈ మెయిన్ ఫైనల్ 'కీ' ని తొలగించిన ఎన్‌టీఏ

**జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫైనల్ 'కీ'ని విడుదల చేసిన ఎన్‌టీఏ.. కొద్ది సేపటికే దాన్ని తొలగించింది.**



**ఈ కబురు:** జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫైనల్ 'కీ'ని విడుదల చేసిన ఎన్‌టీఏ.. కొద్ది సేపటికే దాన్ని తొలగించింది. దీనికిగల కారణాలను మాత్రం వెల్లడించలేదు. దీంతో తరువాయి 2లో

## వక్ఫ్‌బోర్డు ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ముస్లింలకు పంచుతాం: కిషన్‌రెడ్డి

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటలైజేషన్ చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.**



**ఈ కబురు:హైదరాబాద్:**

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటలైజేషన్ చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎప్పటికప్పుడు ప్రకటిస్తామన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఆస్తులపై వచ్చిన ఆదాయంలో లాభాన్ని పేద ముస్లింలకు పంచుతామన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి కబ్జాకు గురైందని, ముస్లిం సమాజం వాస్తవాలు గుర్తించాలని కోరారు. జిల్లాల్లో నిర్వహించే సమావేశాలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించాలని పార్టీ నేతలను కోరారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలకు సూచించారు.

## దేశంలోనే రోల్‌మోడల్‌గా 'భూ భారతి' చట్టం

**ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలు చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.**



ఈ కబురు: ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు.

''ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూభారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం తరువాయి 2లో



## పాక్ దుర్బుద్ధి.. కశ్మీర్‌ను మర్చిపో లేకపోతోందట..!

2లో



## ఆదాయ పన్ను వద్దు.. టారిఫ్‌ల ఆదాయమే ముద్దు: ట్రంప్

## హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా

**ఢిల్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎలా ఉండాలి.. కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపించేలా ఉండాలి. కానీ రివర్సులో కేంద్రమే చుక్కలు చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసు వదిలేలా లేదు. దీంతో కాంగ్రెస్ నేతలు రాష్ట్రాల్లో ధర్నాలు చేస్తున్నారు. కానీ ఈడీ వీటిని కనీసం పట్టించుకున్నట్లు కనిపించట్లేదు.**




**ఈ కబురు:** ఢిల్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎలా ఉండాలి.. కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపించేలా ఉండాలి. కానీ రివర్సులో కేంద్రమే చుక్కలు చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసు వదిలేలా లేదు. దీంతో కాంగ్రెస్ నేతలు రాష్ట్రాల్లో ధర్నాలు 2లో

## జగన్ అక్రమాస్తుల కేసు..

### దాల్మియా సిమెంట్స్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ



**ఈ కబురు: హైదరాబాద్:**

జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. రూ.793 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు తెలిపింది. కడప జిల్లాలో 417 హెక్టార్ల సున్నపురాయి గనులను అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు లీజుకిచ్చింది. ఇందులో అక్రమాలు చోటు చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది.

తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.



## తెలంగాణ గ్రూప్1 నియామక ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

**తెలంగాణలో నిర్వహించిన గ్రూప్-1 నియామక ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించవచ్చని తెలిపింది.**

**ఈ కబురు:** హైదరాబాద్: తెలంగాణలో నిర్వహించిన గ్రూప్1 నియామక ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించవచ్చని తెలిపింది. అయితే, విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఇటీవల వెల్లడించిన గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్‌ను సవాల్ చేస్తూ 20 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. జీఆర్ఎల్‌లో అవకతవకలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు.

మెయిన్స్ పత్రాల మూల్యాంకనం సరిగా నిర్వహించలేదని, అందుకే అభ్యర్థులు నష్టపోయారని పిటిషనర్లు పేర్కొన్నారు. మూల్యాంకనం, నియామకాలు నిబంధనలకు విరుద్ధమని, తిరిగి మూల్యాంకనం చేయాలని, లేదంటే మరోసారి మెయిన్స్ నిర్వహించాలని కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. మూల్యాంకనంపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర సంస్థతో విచారణ చేయించాలని కోరారు. ఈ మేరకు ప్రతివాదులను ఆదేశించాలని 20 మంది గ్రూప్ 1 అభ్యర్థులు అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీపీఎస్సీని ప్రతివాదులుగా చేర్చారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.



## ఆదాయ పన్ను వద్దు.. టారిఫ్‌ల ఆదాయమే ముద్దు: ట్రంప్

**టారిఫ్‌లు పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే అమెరికాకు ఇన్‌కమ్ ట్యాక్స్ అవసరం ఉండదని ట్రంప్ అభిప్రాయపడ్డారు.**

**ఈ కబురు:** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ప్రపంచ దేశాల నుంచి వసూలుచేయనున్న టారిఫ్‌లపై భారీ అంచనాలు పెట్టుకొన్నారు. దేశానికి ఈ సొమ్ము లభిస్తే ఇప్పటికే ప్రజల నుంచి వసూలుచేస్తున్న ఆదాయపు పన్ను అవసరం ఇక ఉండబోదని అభిప్రాయ పడ్డారు. తాజాగా ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 18701913 మధ్యలో అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ లేదని.. టారిఫ్‌లే ప్రభుత్వ ప్రధాన ఆదాయ వనరని వెల్లడించారు. ఆ సమయంలో అమెరికా అత్యంత సంపన్నదేశంగా వర్ధిల్లిందన్నారు. 1880ల్లో మిగులు నిధులు ఖర్చు చేసేందుకు ఓ కమిటీని కూడా ఏర్పాటుచేశారన్నారు. కానీ, 1913లో ఆదాయపు పన్ను వచ్చాక పరిస్థితి మారిందని చెప్పారు.

''టారిఫ్‌ల నుంచి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. అది ఆదాయపు పన్నును భర్తీ చేస్తుంది. ప్రస్తుతం విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు'' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు.

అమెరికా క్రిమినల్ జస్టిస్‌లో మార్పుల అంశంపై ట్రంప్ స్పందిస్తూ..ఎల్ సాల్వడార్ ప్రెసిడెంట్ నయిబ్ అనుసరిస్తున్న భద్రతా చర్యలను అభినందించారు. భారీ జైళ్లను నిర్మించడాన్ని మెచ్చుకొన్నారు. అంతేకాదు.. బైడెన్ సమయంలో దేశంలోకి అనుమతించిన నేరగాళ్లను వాటిలోకి పంపిస్తామన్నారు.



## టోక్యో మెట్రోను సందర్శించిన సీఎం రేవంత్ బృందం

**సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పర్యటన సందర్భంగా రేవంత్ తన బృందంతో కలిసి ప్రఖ్యాత టోక్యో మెట్రోను సందర్శించారు. టోక్యో మెట్రోను తొమ్మిది లైన్లతో అత్యాధునికంగా నిర్మించారు. దీంతో దాని కార్యాచరణ, సాంకేతిక వినియోగాన్ని తెలంగాణ బృందం పరిశీలించింది. స్థానిక ప్రయాణికులతో పాటూ అంతర్జాతీయ ప్రయాణికులకు అత్యంత సౌకర్యవంతమైన సేవలు అందిస్తున్న విధానాలను ఈ సందర్భంగా అధ్యయనం చేసింది.**

హైదరాబాద్ మెట్రో రెండవ దశ విస్తరణకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించే క్రమంలో ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అధ్యయనం చేసే క్రమంలో ముఖ్యమంత్రి తన బృందంతో కలిసి టోక్యో మెట్రోను పరిశీలించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో రెండో దశ మెట్రో పనులకు ఇప్పటికే ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మొత్తం ఐదు మార్గాల్లో మెట్రో నిర్మాణం జరగనుంది. ఈ దశలో 116.4 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరుగుతోంది. రెండో దశలో 24వేల కోట్ల అంచనాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో రాష్ట్రం 30 శాతం, కేంద్రం 18 శాతం వాటాను కేటాయిస్తున్నాయి.

# హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా

మొదటి పేజి తరువాయి

చేస్తున్నారు. కానీ ఈడీ వీటిని కనీసం పట్టించుకున్నట్లు కనిపించట్లేదు.
ఢిల్లీలో ప్రతిపక్ష కాంగ్రెస్ ఎలా ఉండాలి.. కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపించేలా ఉండాలి. కానీ రివర్సులో కేంద్రమే చుక్కలు చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. నేషనల్ హెరాల్డ్ కేసు వదిలేలా లేదు. దీంతో కాంగ్రెస్ నేతలు రాష్ట్రాల్లో ధర్నాలు చేస్తున్నారు. కానీ ఈడీ వీటిని కనీసం పట్టించుకున్నట్లు కనిపించట్లేదు.
హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చర్యలను నిరసిస్తూ ఈ ధర్నా చేశారు. ఈ కేసు రాజకీయ కక్షతో పెట్టినదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని సంస్థలను దుర్వినియోగం చేస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

**నేషనల్ హెరాల్డ్ కేసు వివరాలు:**

నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన వార్తాపత్రిక, దీనిని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురించింది. 2010లో, ఏజేఎల్‌పై కాంగ్రెస్ పార్టీకి రూ.90.25 కోట్ల రుణం ఉండగా, ఈ రుణాన్ని యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే నామమాత్రపు సంస్థకు రూ.50 లక్షలకు బదిలీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు యంగ్ ఇండియాలో 76% వాటాలు కలిగి ఉన్నారు. ఈ లావాదేవీలో ఆర్థిక అవకతవకలు, మనీ లాండరింగ్ జరిగాయని బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి 2014లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఈడీ 2021లో దర్యాప్తు ప్రారంభించింది.




# పాక్ దుర్బుద్ధి.. కశ్మీర్‌ను మర్చిపోలేకపోతోందట..!

**కశ్మీర్‌ను తాము మర్చిపోలేమంటూ పాక్ తన దుర్బుద్ధిని బయటపెట్టింది.**

**ఈ కబురు:** అంతర్జాతీయ వేదికలపై ఎన్ని మొట్టికాయలు పడినా పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదు. జమ్మూకశ్మీర్ పేరు చెప్పి, భారత్‌ను నిందలపాలు చేయాలని పాకులాడి బోర్లా పడుతున్నా దాని బుద్ధి మారడం లేదు. తాజాగా దాయాది దేశం ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు.

ఇస్లామాబాద్‌లో ఓవర్సీస్ పాకిస్థానీస్ కన్వెన్షన్‌లో మునీర్ మాట్లాడారు. ''విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్



స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుంది'' అని మాట్లాడారు.

''ఉగ్రవాద కార్యకలాపాల వల్ల పాకిస్థాన్‌కు పెట్టుబడులు రాకపోవచ్చని చాలామంది భయపడుతున్నారు. ఉగ్రవాదులు దేశ భవిష్యత్తును హరించగలరని మీరు భావిస్తున్నారా..?''అంటూ భారత సైన్యాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. పాక్‌కు బలోచిస్థాన్ గర్వకారణమన్నారు. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ''ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం'' అంటూ బీరాలు పలికారు.

## జేఈఈ మెయిన్ ఫైనల్ 'కీ' ని తొలగించిన ఎన్‌టీఏ

మొదటి పేజి తరువాయి

అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. జేఈఈమెయిన్ పరీక్ష సమాధానాల్లో పలు తప్పిదాలు ఉన్నాయని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు ఫైనల్ 'కీ'ని వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్లు జాతీయ పరీక్షల సంస్థ వెల్లడించింది. రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 2 నుంచి 9 వరకు ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. గత జనవరి, ఇటీవల జరిగిన రెండు విడతల పరీక్షల్లోని ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని ర్యాంకులు కేటాయిస్తారు. అయితే, జేఈఈమెయిన్ పరీక్ష సమాధానాల్లో పలు తప్పిదాలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తుండడంపై ఇటీవల స్పందించిన ఎన్‌టీఏ.. తుది 'కీ' వచ్చేవరకు విద్యార్థులు వేచి చూడాలని సూచించింది. తుది 'కీ' మాత్రమే స్కోరును నిర్ణయిస్తుందని, ప్రాథమిక 'కీ'ల ఆధారంగా విద్యార్థులు ఓ నిర్ణయానికి రాకూడదని తెలిపింది

# వక్ఫ్ చట్టం చట్టబద్ధతపై విచారణ.. వారం గడువు కోరిన కేంద్రం

**వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా సుప్రీం కోర్టు అందుకు అంగీకరించింది.**

వక్ఫ్ (సవరణ) చట్టం2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తదుపరి



విచారణను సుప్రీంకోర్టు మే 5కు వాయిదా వేసింది.

**దేశ సమ్మిళిత సంస్కృతికి ప్రతీక 'ఉర్దూ'**
ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో.. ఎక్స్అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ సూచించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్అఫీషియో సభ్యులను నియమించొచ్చని పేర్కొంది. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది.

## దేశంలోనే రోల్‌మోడల్‌గా 'భూ భారతి' చట్టం.

మొదటి పేజి తరువాయి

అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేది'' అని పొంగులేటి అన్నారు

# కోర్టు ఆదేశాలను పాటిస్తాం

**కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తామంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సుప్రీంకోర్టుపై అపారమైన నమ్మకం ఉందని, న్యాయస్థానం అడిగిన ప్రతి అంశానికి వివరణ ఇస్తామన్నారు.**

**ప్రభుత్వ ఉద్దేశాన్నీ తెలియజేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు**

**ఈ కబురు:హైదరాబాద్:**
కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తామంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సుప్రీంకోర్టుపై అపారమైన నమ్మకం ఉందని, న్యాయస్థానం అడిగిన ప్రతి అంశానికి వివరణ ఇస్తామన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

''కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు చెప్పింది. కోర్టు ఏం చెయ్యమంటే అది చేస్తాం. ప్రభుత్వం ఏది చేసినా చట్టాలకు లోబడే ఉంటుంది. అదే సమయంలో అక్కడ కంపెనీలు ఏర్పాటు చేసి లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ



ప్రధాన ఉద్దేశం. ఈ విషయాన్ని సైతం సుప్రీంకోర్టుకు వివరిస్తాం'' అని మంత్రి తెలిపారు.

**యువ వికాసం, సన్నబియ్యంపై చర్చ జరగకుండా ప్రతిపక్షాల కుట్ర**
''రాజీవ్ యువ వికాసం, సన్నబియ్యం పంపిణీ పథకాల మీద చర్చ జరగకుండా ప్రతిపక్షాలు కుట్ర చేశాయి. ఏఐతో నకిలీ వీడియోలు సృష్టించి వ్యవస్థలను తప్పుపట్టేలా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశాయి. వాటిని కొందరు కేంద్ర మంత్రులు సైతం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అవి నకిలీవని మేం పిటిషన్ వేశాక తొలగించారు. భాజపా రాష్ట్ర నేతలు ప్రధాని మోదీకి వాస్తవాలు చెప్పకుండా తప్పుదోవ పట్టించారు. అందుకే ఆయన మా ప్రభుత్వం మీద విమర్శలు చేశారని నమ్ముతున్నాం. ప్రస్తుత 400 ఎకరాల భూములను ఆనుకుని 1,600 ఎకరాల జనసంచారం లేని ప్రాంతముంది. అందులో నుంచి జింకలు, నెమళ్లు ఇటూఅటూ తిరగడం సహజం. ఆ వీడియోల్లో చూపినట్లు హైదరాబాద్ చుట్టుపక్కల ఏనుగులు ఉన్నాయా? నకిలీ వీడియోలు ఏ అధికారి రీట్వీట్ చేసినా చర్యలుంటాయి. మొదటి నుంచీ భారాస, భాజపాలు కలిసే పనిచేస్తున్నాయి. ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నట్లు తాజా పరిణామాలను పరిశీలిస్తే అర్థమవుతుంది'' అని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

**వారు మళ్లీ అధికారంలోకి వస్తే కదా...**
''తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన రెండోరోజు నుంచే ప్రభుత్వాన్ని కూల్చి, గద్దెనెక్కాలని భారాస చూస్తోంది. దుబ్బాక భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో కొత్తేముంది? పింక్ బుక్ రాయడానికి భారాస వారు మళ్లీ అధికారంలోకి వస్తే కదా. మంత్రి పదవులు ఎవరికి ఇవ్వాలనేది పార్టీ అధిష్ఠానం చూసుకుంటుంది. ప్రభుత్వమైనా, నాయకులైనా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగానే పనిచేయాలి. జానారెడ్డి అధిష్ఠానానికి లేఖలో ఏంరాశారో నాకు తెలియదు. ఎవరి అభిప్రాయాలు వారికుంటాయి. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌ను నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారు. అందులో భాగంగానే 12 ఏళ్ల క్రితం నాటి నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ ఛార్జిషీట్ వేసింది. రూపాయి కూడా చేతులు మారనప్పుడు మనీ లాండరింగ్ కేసు ఎలా పెడతారు? ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యే'' అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు

## రాయదుర్గంలో గేమ్ ఆన్
# బాక్స్ క్రికెట్ ప్రారంభం పాల్గొన్న
## గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**క్రికెట్ ఆడి అలరించిన నాయకులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామంలో నూతనంగా "గేమ్ ఆన్" బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేశారు. నిర్వాహకులు తౌఫిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గ్రౌండ్ ను బుధవారం రాత్రి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. చక్కటి శారీరక సామర్థ్యం పెంపునకు క్రికెట్ దోహదపడుతుందన్నారు. నేటి యువతరానికి క్రీడా ప్రాంగణాలు అందుబాటులో లేకపోవటం బాధాకరమన్నారు. అనంతరం స్థానిక యువకులతో కలిసి కాసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు దారుగుపల్లి నరేష్, సంజీవ, సుమన్, రంగస్వామి, దుర్గ రామ్, ప్రవీణ్, క్రాంతి, యాదయ్య,నరేష్, దశరథ్, శంలేట్ పాండు, రజినీకాంత్, నరేందర్, సుధీర్, సలావుద్దీన్, ఈవెంట్ ఆర్గనైజర్ అర్జున్ తో పాటు స్థానికులు పాల్గొన్నారు.


గేమ్ ఆన్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభిస్తున్న గంగాధర్ రెడ్డి, సాయిబాబా


స్థానిక క్రీడాకారులతో నాయకులు

## ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని విభాగాలు
# సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
ప్రజా సమస్యల పరిష్కారంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయంలో గురువారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమిష్టి కృషితో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలన్నారు. కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కోసం అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజి, మంచినీటి వసతి, విధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని, అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు. అంతర్గత రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, కాలనీలలో పూర్తి స్థాయిలో రోడ్ల ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే వర్షాకాలంలోపు నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. ప్రజావసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని, కూడళ్ల సుందరీకరణ చేపట్టాలని, చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రహిత సమాజం కోసం ట్రాఫిక్ మెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫూట్ పాత్ ల అక్రమాలను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ ప్రసాద్, ఇంద్ర బాయి, డీఈలు దుర్గ ప్రసాద్, విశాలాక్షి, శ్రీదేవి, ఏఈలు జగదీష్, ప్రశాంత్, రషీద్, ప్రతాప్, సంతోష్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను
# విజయవంతం చేయాలి : కొమిరిశెట్టి సాయిబాబా

**గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశాల్లో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన వరంగల్ లో భారీ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులు హాజరవుతున్న ఈ సభకు గులాబీ కండువా కప్పుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు భారీ ఎత్తున కార్యకర్తలను సభకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని సూచించారు. రజతోత్సవ సభలో పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు, ప్రజా సమస్యలపై పోరాటాలకు సంబంధించి అధినేత కెసిఆర్ విశానిర్దేశం చేయనున్నారని అన్నారు. నేడు తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచిందన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని మాజీ వార్డు సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, సీనియర్ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.


నాయకులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న సాయిబాబా


మాజీమంత్రి కేటీఆర్ తో రవీందర్ యాదవ్

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను
# కలిసిన రవీందర్ యాదవ్

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ.రామారావును గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన రవీందర్ యాదవ్ నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు రవీందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన వరంగల్ లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పురస్కరించుకొని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసినట్లు తెలిపారు. రజతోత్సవ సభ విజయవంతానికి కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలను సభకు తీసుకురావాలని కేటీఆర్ సూచించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ పాల్గొంటున్న రజతోత్సవ సభ అత్యంత కీలకమైనదని, పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, పోరాట పంతాపై కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రజతోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## గచ్చిబౌలిలో దారుణం
# పెళ్లికి నిరాకరించిన ప్రియుడు

**ప్రియుడు ఉంటున్న ఇంటిపై నుంచి దూకి ప్రియురాలు ఆత్మహత్య**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
ప్రేమించిన ప్రియుడు వివిధ కారణాలు చెబుతూ పెళ్లికి నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రియురాలు.. ప్రియుడు ఉంటున్న ఇంటి భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని గచ్చిబౌలి బంజారా నగర్ లో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. అస్సాం రాష్ట్రం కొచ్చర్ జిల్లా పరిధిలోని బస్కంది గ్రామానికి చెందిన సుల్తానా బేగం(26) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చింది. గచ్చిబౌలి పరిధిలోని సిద్ధిక్ నగర్ లో నివాసం ఉంటూ గచ్చిబౌలిలో గల అంతేరా హోటల్లో సర్వర్ గా పనిచేస్తుంది. పశ్చిమ బెంగాల్ నుంచి నగరానికి వచ్చి గచ్చిబౌలి బంజారా బస్తీలో నివాసం ఉంటూ నవాబ్ హోటల్ లో మేనేజర్ గా పని చేస్తున్న సైదుల్లా షేక్ (28)తో సుల్తానాకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం ప్రేమగా మారగా గత మూడేళ్లుగా ఇరువురు ప్రేమించుకుంటున్నారు. కాగా తన తల్లిదండ్రులు సుల్తానాకు పెళ్లి చేసేందుకు సంబంధాలు చూస్తూ ఉండడంతో.. ప్రేమించిన ప్రియుడు సైదుల్లాను పెళ్లి కోసం ఒత్తిడి చేయసాగింది. ప్రతిసారి ఏదో ఒక కారణం చెప్పి పెళ్లికి నిరాకరిస్తూ వచ్చిన సైదుల్లా గత కొంతకాలంగా సుల్తానాతో ఫోన్లో సైతం మాట్లాడకుండా నెంబర్ ను బ్లాక్ లో పెట్టాడు. ఈ విషయమై బుధవారం ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దీంతో స్నేహితురాలికి సుల్తానా ఫోన్ చేసి సైదుల్లా నివాసం ఉంటున్న భవనం పైనుంచి దూకి చనిపోతానని చెప్పింది. ఇదే విషయాన్ని సదరు యువతి సైదుల్లాకు చెప్పగా అతను పట్టించుకోలేదు. దీంతో మనస్థాపానికి గురైన సుల్తానా గురువారం ఉదయం 5 గంటలకు బంజారా బస్తీలో సైదుల్లా నివాసం ఉంటున్న భవనం పైకి ఎక్కి 6వ అంతస్థు నుంచి దూకింది. భవనం కింద పార్కు చేసి ఉంచిన బ్రిజా కారు మీద పడడంతో సుల్తానాకు తీవ్ర గాయాలయ్యాయి. బ్రీజా కారు పూర్తిగా ధ్వంసమైంది. తీవ్ర గాయాలైన సుల్తానాను కొండాపూర్ లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించాగా, చికిత్స పొందుతూ ఉదయం 9 గంటలకు మృతి చెందింది. తన కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


సుల్తానా బేగం



# అమరావతి పర్యటన.. ప్రధాని మోదీ షెడ్యూల్ ఖరారు

**రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది.**

**అమరావతి:** రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది.
మరోవైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

# సెన్సెక్స్ 1500 పాయింట్లు జంప్.. ర్యాలీకి ఐదు కారణాలు



**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 1500 పాయింట్లు, నిఫ్టీ 414 పాయింట్లు లాభపడింది.**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, చైనా మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సూచీలను ముందుండి నడిపించాయి. దేశీయంగా కనిష్ఠ స్థాయికి రిటైల్ ద్రవ్యోల్బణ చేరడం, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు కూడా పాజిటివ్ సెంటిమెంట్‌కు తోడయ్యాయి. దీంతో సెన్సెక్స్ 1500 పాయింట్ల మేర లాభపడి మళ్లీ 78 వేల మార్కును దాటగా.. నిఫ్టీ దాదాపు 400 పాయింట్ల మేర లాభపడి 23,800 ఎగువన ముగిసింది. మదుపర్ల సంపదగా వ్యవహరించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్లకు పైగా పెరిగి రూ.419 లక్షల కోట్లకు చేరింది.

**కంపెనీ నిధులతో విలాసాలు.. ఆల్‌టైమ్ గరిష్ఠాల నుంచి జెన్సోల్ స్టాక్ 90% పతనం**

బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 76,968.02 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,044.29) వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత క్రమంగా లాభాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 78,616.77 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1508.91 పాయింట్ల లాభంతో 78,553.20 వద్ద ముగిసింది. నిఫ్టీ 414.45 పాయింట్ల లాభంతో 23,851.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.35గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ షేర్లు మినహా మిగిలిన షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నెల్ (జొమాటో), ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 3,324 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..** బ్యాంకింగ్ స్టాక్స్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్ కలిసి సెన్సెక్స్‌ను దాదాపు 600 పాయింట్లు పెరగడంలో దోహదపడ్డాయి.విదేశీ సంస్థాగత మదుపర్లు బుధవారం రూ.3,936 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. రెండు సెషన్లలో ఈ మొత్తం దాదాపు రూ.10 వేల కోట్లుగా ఉంది. ఇది మన దేశీ ఈక్విటీ మార్కెట్లపై నమ్మకాన్ని పెంచింది.అమెరికా కరెన్సీ అయిన డాలరు విలువ బలహీన పడడం మన మార్కెట్లకు సానుకూల పరిణామం అని అనలిస్టులు చెబుతున్నారు. టారిఫ్‌ల విషయంలో అమెరికా, జపాన్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. ఇది సెంటిమెంట్‌ను బలపరిచింది. ఇదే తరహాలో భారత్‌తో కూడా సానుకూల ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందన్న అంచనాలు దీనికి తోడయ్యాయి. దీంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ 66 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే భారత్‌కు ఎంతకాలం తక్కువ ధరల వద్ద క్రూడ్ లభిస్తే ఆ మేర ద్రవ్యలోటు తగ్గుతుంది.


# హిమాలయాల్లో భారత్ ఘనత: ప్రపంచంలోనే ఎత్తైన 3D ప్రింటెడ్ నిర్మాణం



**భారత రక్షణ, నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం లిఖితమైంది. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ ,3 ఐఐటీ హైదరాబాద్ సంయుక్తంగా లేహ్‌లో సముద్రమట్టానికి 11 వేల అడుగుల ఎత్తులో దేశ తొలి 3డీ ప్రింటెడ్ రక్షణాత్మక సైనిక నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు.**

భారత సైన్యం తరపున ప్రాజెక్ట్ ప్రబల్‌లో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఐఐటీ పీహెచ్‌డీ విద్యార్థి అరుణ్ కృష్ణన్ దీనికి సహకారం అందించారు. అత్యంత ఎత్తైన ప్రదేశాలు, తక్కువ ఆక్సిజన్ ఉన్న ప్రాంతాల్లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 3డీ నిర్మాణంగా ఇది గుర్తింపు పొందింది. ఐఐటీ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ కేవీఎల్ సుబ్రమణ్యం మార్గదర్శకంలో.. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్, ఐఐటీ హైదరాబాద్ బృందాలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే ప్రత్యేక 3డీ ప్రింటింగ్ సాంకేతికతను అభివృద్ధి చేశాయి. ఇందులో భాగంగా స్థానికంగా లభించే పరికరాలను ఉపయోగించి అనుకూలమైన రక్షణాత్మక బంకర్‌ను నిర్మించారు. ఈ నిర్మాణానికి 14 గంటల సమయం పట్టింది. ప్రబల్ కార్యక్రమం స్వదేశీ సాంకేతికత, విద్యాపరిశ్రమ సహకారం ద్వారా నిర్మాణ శాస్త్రాన్ని ముందుకు తీసుకెళ్లింది. ఈ 3డీ బంకర్ భారతదేశంలో తొలిసారి కాగా, సవాళ్లు ఎదురయ్యే ప్రాంతాల్లో వేగవంతమైన నిర్మాణాలకు మార్గం సుగమం చేసి, రక్షణ సన్నద్ధతను బలోపేతం చేస్తుంది. ఈ అద్భుత ప్రాజెక్ట్.. ఇంజినీరింగ్ నూతనత్వం, సైనిక ఉపయోగం, మేక్ఇన్ఇండియా సంకల్పాన్ని కలగలిపి భవిష్యత్ సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తుంది. ఈ సందర్భంగా సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సీఈఓ 'ధ్రువ్ గాంధీ' మాట్లాడుతూ.. "లడఖ్‌లోని ఎత్తైన ప్రాంతాల్లో ఆక్సిజన్ స్థాయి తక్కువగా ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో ప్రాజెక్ట్ విజయవంతం కావడం మా బృందానికి, యంత్రాలకు పెద్ద సవాలనే చెప్పలి. అయినా.. రోబోటిక్ ప్రింటర్ వ్యవస్థను 24 గంటల్లో సిద్ధం చేసి, 5 రోజుల రికార్డు సమయంలో అందించి విజయం సాధించాం" అని పేర్కొన్నారు. ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్ కేవీఎల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. "ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన అంశాల్లో ఒకటి తీవ్రమైన పర్యావరణ పరిస్థితుల్లో పనిచేసేందుకు ప్రత్యేకంగా రూపొందించిన పరికరాల అభివృద్ధి. ఎత్తైన ప్రాంతాల్లో తక్కువ ఆక్సిజన్, తక్కువ ఆర్ద్రత, ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అలాంటి పరిస్థితుల్లో కేవలం నిర్మాణాత్మక వినూత్నత మాత్రమే కాకుండా, అత్యుత్తమ విజ్ఞానం అవసరమైంది. ఐఐటీ హైదరాబాద్ బృందం, సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ కలిసి, మెరుగైన యంత్రాలను, మన్నిక కలిగిన కాంక్రీట్ మిశ్రమాన్ని తయారు చేసింది. అలా ఆ ప్రదేశంలోనే 3డీ ప్రింటింగ్ ద్వారా నిర్మించగలిగారు" అని వెల్లడించారు. ఐఐటీ పీహెచ్‌డీ స్టూడెంట్ అరుణ్ కృష్ణన్ మాట్లాడుతూ.. "ఐఐటీ హైదరాబాద్‌లో నేను ఎంటెక్ చేస్తున్న సమయంలో ప్రబల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం. లేహ్ వంటి ఎత్తైన ప్రాంతాల్లో 3డీ ప్రింటింగ్ నిర్మాణాన్ని తీసుకురావడానికి అనేక బృందాలు, కంపెనీలు ప్రయత్నించాయి. అయితే లడాఖ్‌లోని తీవ్ర వాతావరణ పరిస్థితులు వారికి పెను సవాలును విసిరాయి" అని తెలిపారు. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ హరికృష్ణ జీడిపల్లి మాట్లాడుతూ.. "2022 నుంచి మేము అడిటివ్ కన్‌స్ట్రక్షన్‌లో సవాళ్లను అధిగమించుకుంటూ వస్తున్నాం. భారతదేశపు తొలి 3డీ ముద్రిత వంతెనను, ప్రపంచంలోనే మొదటి 3డీ ముద్రిత ప్రార్థనా మందిరాన్ని మేమే నిర్మించాం. భారత సైన్యం కోసం, స్థానికంగా దొరికే పరికరాలను ఉపయోగించి, తొలిసారిగా ఒక 3డీ ముద్రిత వైద్య సదుపాయాన్ని, ఇన్‌సిటు పద్ధతిలో నిర్మించాం" అని వివరించారు.

# పసిడి నాణ్యతను గుర్తించండిలా..



**హాల్‌మార్క్‌తోనే మోసాలకు చెక్ యూనిక్ ఐడీ నంబర్‌ను బట్టి స్వచ్ఛత నాణ్యత శాతం సర్టిఫికెట్‌తోనే అసలు గుర్తింపు**

బంగారం ఆభరణాలంటే ఇష్టపడని వారుండరు. ముఖ్యంగా మహిళలు మక్కువ చూపుతారు. హుందాకు చిహ్నంగా భావిస్తారు. అందుకే పెళ్లిళ్లు, శుభకార్యాలయాల్లో బంగార ఆభరణాలదే అగ్రస్థానం. ధర ఎంత పెరిగినా.. పసిడిని కొనుగోలు చేయడం మానరు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం సంప్రదాయ అవసరాలు తీర్చడమే కాకుండా పెట్టుబడులకు కూడా ఉపయోగపడుతోంది. అందుకే చాలా మంది భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బంగారం కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే అసలు బంగారం, దాని నాణ్యతను సులువుగా గుర్తించి మోసాలకు చెక్ పెట్టొచ్చు. ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రూ.95 వేలకుపైగా చేరింది. ఈ క్రమంలో కొనుగోలు సమయంలో వినియోగదారులు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**బంగారంలోనే రంగులు**

బంగారు ఆభరణం తయారీలో నికెల్, మాంగనీస్ లేదా పల్లాడియం వంటి లోహాలు కలుపుతారు. అప్పుడు అది బంగారం వర్ణంలోనే కొంచెం తెల్లని ఛాయలో ఉంటుంది. రాగి ఎక్కువ కలిపితే ఎరుపు, గులాబీ ఛాయలో కనిపిస్తుంది. రోజ్‌గోల్డ్ అయితే అందులో 25 శాతం రాగి కలిపినట్లు అర్థం చేసుకోవచ్చు. అప్పుడు ఆ బంగారంతో 18 క్యారెట్లు మాత్రమే ఉంటుంది. వెండి, మాంగనీస్, రాగిని ఉపయోగిస్తే బూడిద రంగు ఛాయలో ఉంటుంది. కేవలం వెండిని మాత్రమే కలిపితే గ్రీనిస్ షేడ్‌లో కనిపిస్తుంది.

**స్వచ్ఛత గుర్తింపు ఇలా..**

ఆభరణం అంచులు రంగు పోయి బంగారపు వర్ణం కాకుండా ఇతర వర్ణం కనిపిస్తుంటే అది కచ్చితంగా పూత పోసిన ఆభరణమని గ్రహించాలి. నోటి పళ్ల మధ్య పెట్టి బలంతో ఆభరణాన్ని నొక్కి చూడండి. స్వచ్ఛ బంగారమా.. పూత పోసిందా అని తెలుసుకోవచ్చు. పంటి గాట్లను గమనించి బంగారం నాణ్యతను సులభంగా తెలుసుకోవచ్చు. బంగారంలో ఇనుము కలిసి ఉంటే అయస్కాంతంతో గుర్తించొచ్చు. షైనింగ్ లేని సిరామిక్ ప్లేట్ మీద బంగారు ఆభరణాన్ని రుద్దితే నల్లని చారలు పడితే అది స్వచ్ఛమైనది కాదు. బంగారు గీతలు పడితే స్వచ్ఛమైనది అని అర్థం. ఆభరణం కొనుగోలుకు ముందే షాపు వద్ద నైట్రిక్ యాసిడ్‌తో టెస్ట్ చేయమని కోరవచ్చు. ఆభరణంపై చుక్క నైట్రిక్ యాసిడ్ వేసిన వెంటనే రసాయనిక చర్య ప్రారంభమై ఆకుపచ్చ రంగులో కనిపిస్తే బేస్ మెటల్ లేదా బంగారు పూత వేసిందిగా గ్రహించాలి. బంగారం వర్ణంలోనే రియాక్షన్ కనిపిస్తే బంగారం పూత వేసి ఇత్తడిగా గమనించాలి. పాల రంగులో కనిపిస్తే వెండి ఆభరణంగా ఎలాంటి రియాక్షన్ లేకపోతే దానిని స్వచ్ఛమైన ఆభరణంగా గుర్తించాలి.

**కేడీఎం అంటే..**

జ్యువెల్లరీ దుకాణంలో బంగారం కొనే సమయంలో ఆ ఆభరణం కేడీఎం అని షాపు యజమానులు చెబుతారు. అసలు కేడీఎం అంటే బంగారు ఆభరణాలు తయారీలో కాడ్మియంతో సోల్డరింగ్ చేస్తారు. ఇవి 91.6 స్వచ్ఛతతో ఉంటాయి.

**ఇవి గమనించాలి..**

24 క్యారెట్ల బంగారంలో 99.9, 22 క్యారెట్ బంగారంలో 91.6 శాతం స్వచ్ఛత ఉంటుంది. స్వచ్ఛ బంగారం మొత్తగా ఉంటుంది. బంగారంలో కలిపిన ఇతర లోహాల శాతాన్ని బట్టి ఆభరణాల రంగు, గట్టిదనం, మన్నిక ఆధారపడి ఉంటాయి. నాణ్యత తెలిపే కొలమానం వేయించుకుని రశీదులు తీసుకోవాలి. భవిష్యత్‌లో తేడా వస్తే కేసు వేయడానికి అవకాశం ఉంటుంది.

**24 క్యారెట్లు అంటే..**

బంగారం స్వచ్ఛతను క్యారెట్ల రూపంలో కొలుస్తారు. 99.9 శాతం స్వచ్ఛత ఉన్న బంగారాన్ని 24 క్యారెట్ల బంగారం అంటారు. దీనితో ఆభరణాలు చేయరు. ఇది బిస్కెట్ రూపంలోనే ఉంటుంది. ఆభరణాలు గట్టిగా , మన్నికగా ఉండేందుకు గాను స్వచ్ఛమైన బంగారానికి రాగి, వెండి, కాడ్మియం, జింక్ వంటి ఇతర లోహాలు కలుపుతారు. ఇలా చేయడం ద్వారా బంగారం స్వచ్ఛత 22.18.14 క్యారెట్లుగా నిర్ధారిస్తారు.

**హాల్‌మార్క్ సర్టిఫికెట్‌తో పసిడి నాణ్యత..**

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశ పెట్టింది. తయారైన ఆభరణం చిన్నదైనా, పెద్దదైనా హాల్‌మార్క్ ముద్ర, నాణ్యత శాతాన్ని సూచించే నంబర్‌తో పాటు ఆ వస్తువు సర్టిపై చేసిన హాల్‌మార్క్ సెంటర్ వివరాలు తెలిపే హెచ్‌యూఐడీ హాల్‌మార్క్ యూనిక్ ఐడీ నంబర్ విధిగా ఉండాలి. ఈ అన్ని వివరాలను కొనుగోలు రశీదులో పొందుపర్చి వినియోగదారుడికి అందించాల్సి ఉంటుంది. కానీ వ్యాపారులు ఇవేవి చేయకపోగా అన్ని ఆభరణాలు 91.6 అని విక్రయిస్తున్నారు. దీనికి రశీదులు ఇవ్వకుండా.. ఇచ్చినా అందులో వివరాలు తెలుపడం లేదు. దీనిపై వినియోగదారులు చైతన్యవంతులై నిలదీయాలి.

**క్యారెట్ల బట్టి స్వచ్ఛత..**
**24 క్యారెట్లు: 99.9 శాతం స్వచ్ఛత ఇది. బిస్కెట్ రూపంలో ఉంటుంది.**
**22 క్యారెట్లు: 91.6 శాతం బంగారం, మిగతా 8.4 శాతం ఇతర లోహాలు కలుస్తాయి.**
**18 క్యారెట్లు: 75 శాతం బంగారం, మిగతా 25శాతం ఇతర లోహాలు**
**14 క్యారెట్లు: 58.5 శాతం బంగారం, మిగతా భాగం ఇతర లోహలు**
**12 క్యారెట్లు: 50 శాతం మాత్రమే బంగారం, మిగతా 50 శాతం ఇతర లోహాలు మిశ్రమంతో తయారీ అవుతుంది.**
**10 క్యారెట్లు: 41.7 శాతం బంగారం మాత్రమే ఉంటుంది.**

# భారత్‌లో పత్తి పండుతున్నా దిగుమతులెందుకు?



ప్రపంచ వాణిజ్య సంఘర్షణలు, పెరిగిన సుంకాల అనిశ్చితులు, యూఎస్‌లో ధరలు తగ్గడం కారణంగా భారత్‌కు అమెరికా మెట్ట ప్రాంత పత్తి ఎగుమతులు అధికమయ్యాయి. ఫిబ్రవరిఏప్రిల్ మధ్య ఎగుమతులు గణనీయంగా పెరిగి 2.5 ఏళ్ల గరిష్టానికి చేరుకున్నాయి. భారతదేశం ఉత్పత్తి లోటుతో ఇతర పరిస్థితులు యూఎస్ పత్తిని దిగుమతి చేసుకోవ దానికి కారణమవుతున్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

అమెరికా వ్యవసాయ శాఖ (యూఎస్‌డీఏ) గణాంకాల ప్రకారం ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు భారత్‌కు పత్తి ఎగుమతులు 25,901 బేళ్ల నుంచి 1,55,260 బేళ్లకు పెరిగాయి. ఫిబ్రవరి మూడో వారం నుంచి ఎగుమతులు రెండున్నరేళ్ల గరిష్టానికి చేరుకున్నాయి. యూఎస్‌చైనా వాణిజ్య ఉద్రిక్తతలు పెరగడంతో పాటు చైనాకు అమెరికా పత్తి ఎగుమతులు తగ్గుముఖం పట్టడంతో ఈ పెరుగుదల చోటు చేసుకుందని నిపుణులు చెబుతున్నారు. అసలు భారత్‌లో పత్తి గణనీయంగా పండిస్తున్నా యూఎస్ నుంచి ఎందుకు దిగుమతి చేసుకుంటున్నారో కొన్ని కారణాలు తెలుసుకుందాం.

**పొడవైన పత్తి పీజలు**

చైనా తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుగా, అత్యధిక పత్తి నూలు ప్రాసెసర్లు, ఎగుమతిదారుల్లో భారత్ ఒకటిగా ఉంది. కానీ ఇటీవల కాలంలో భారత్‌తో పత్తి దిగుబడి తగ్గుతుంది. దాంతో దేశం పత్తి నికర ఎగుమతిదారు నుంచి దిగుమతిదారుగా మారింది. స్థానికంగా పండుతున్న పత్తి నాణ్యత అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోలేకపోతుంది. మెరుగైన నాణ్యతతో యూఎస్ మెట్ట ప్రాంతాల్లోని పత్తికి గిరాకీ అధికంగా ఉంది. యూఎస్ పత్తి ముఖ్యంగా ఎక్స్‌ట్రాలాంగ్ స్టేపుల్ (ఈఎల్ఎస్)ను కలిగి ఉంటుంది. అంటే పీజల(పత్తి పువ్వులోని రెక్కల్లాంటి భాగాలు) పొడువు ఎక్కువగా ఉంటుంది. ఇది నాణ్యమైన వస్త్రాలకు అనువైనది.

**అధిక జిన్నింగ్ సామర్థ్యం** యూఎస్ పత్తి అధిక జిన్నింగ్ సామర్థ్యం కలిగి ఉంటుంది. యూఎస్‌లో భారత్‌లో మాదిరి కూలీల ద్వారా పత్తిని సేకరించరు. యంత్రాలతోనే దీన్ని ప్రాసెస్ చేస్తారు. దాంతో నాణ్యమైన పత్తి సమకూరుతుంది. భారత్‌లో పత్తి పంటకు అధికంగా రసయనాలు వాడుతారు. ఇది ఎక్కువ మలినాలకు దారితీస్తుంది. వస్త్ర తయారీ కంపెనీలు దీనికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంలేదు.

**ధరలు క్షీణత**

యూఎస్ పత్తి ధరలు ఇటీవల క్షీణించాయి. ఇది భారతీయ కొనుగోలుదారులకు మరింత ఆకర్షణీయంగా మారింది. భారత పత్తి ధరలు సాపేక్షంగా అధికంగా ఉన్నాయి. దాంతో దిగుమతులు పెరగడానికి దారితీసింది. దీనికితోడు చైనా కూడా అమెరికా దిగుమతులపై ఆంక్షలు విధించింది.

ఫలితంగా యూఎస్ పత్తిని భారత్‌లో మార్కెట్ చేసుకుంటున్నారు

# విప్రో లాభం రూ. 3,570 కోట్లు



న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ సేవల దిగ్గజం విప్రో గతేడాది(2024-25) చివరి త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 26 శాతం జంప్‌చేసి రూ. 3,570 కోట్లకు చేరింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 2,835 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం నామమాత్ర వృద్ధితో రూ. 22,504 కోట్లను తాకింది. అంతక్రితం క్యూ4లో రూ. 22,208 కోట్ల టర్నోవర్ సాధించింది. త్రైమాసిక(క్యూ3)వారీగా చూస్తే నికర లాభం 6% పుంజుకోగా.. ఆదాయం 1% బలపడింది. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి విప్రో నికర లాభం 19% ఎగసి రూ. 13,135 కోట్లను అధిగమించగా.. మొత్తం ఆదాయం మాత్రం నామమాత్ర క్షీణతతో రూ. 89,088 కోట్లను తాకింది.

**ఇతర విశేషాలు...**

విప్రో మొత్తం సిబ్బంది సంఖ్య 2,32,614 నుంచి 2,33,346కు బలపడింది.

క్యూ4లో 13% అధికంగా 395.5 కోట్ల డాలర్ల బుకింగ్స్ సాధించింది.

భారీ డీల్స్ బుకింగ్స్ 49% ఎగసి 176.3 కోట్ల డాలర్లకు చేరాయి.

క్యూ4లో ఐటీ సర్వీసుల నిర్వహణ మార్జిన్ 17.5%గా నమోదైంది.

పూర్తి ఏడాదికి 5.4 బిలియన్ డాలర్ల భారీ డీల్ బుకింగ్స్‌తో కలిపి 14.3 బిలియన్ డాలర్లను తాకాయి.

నిర్వహణ మార్జిన్లు క్యూ4లో 1.1%, పూర్తి ఏడాదికి 0.9% చొప్పున పుంజుకున్నాయి.

**క్యూ4లో 26 శాతం జంప్**

**ఆదాయం రూ. 22,504 కోట్లు**

**క్యూ1 ఆదాయ అంచనాలు వీక్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికంలో ఆదాయం 1.5-3.5% క్షీణించవచ్చని విప్రో తాజాగా అంచనా వేసింది. వెరసి ఏప్రిల్-జూన్ (క్యూ1)లో ఐటీ సర్వీసుల బిజినెస్ నుంచి 250.5-255.7 కోట్ల డాలర్ల మధ్య నమోదుకావచ్చని గైడెన్స్ ప్రకటించింది. త్రైమాసికవారీగా వేసిన అంచనాలివి. ప్రపంచ అనిశ్చితుల నేపథ్యంలో ఐటీ అదాయం మందగించవచ్చని అభిప్రాయపడింది. ప్రణాళికల ప్రకారం గతేడాది 10,000 మందికి ఉపాధి కల్పించింది.

**మెగా డీల్స్‌తో...**

స్థూలఆర్థిక అనిశ్చితుల కారణంగా క్లయింట్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు విప్రో సీఈవో, ఎండీ శ్రీని పాలియా పేర్కొన్నారు. అయితే నిలకడ, లాభాల్లో వృద్ధిని కొనసాగించే బాటలో క్లయింట్ల అవసరాలపై దృష్టిపెట్టి సాగుతున్నట్లు తెలియజేశారు. ఇటీవలి టారిఫ్ ప్రకటనలు ప్రపంచ అనిశ్చితులను మరింత పెంచుతున్నట్లు అభిప్రాయపడ్డారు. గతేడాది కుదుర్చుకున్న రెండు మెగా డీల్స్‌తో భారీ కాంట్రాక్ట్ బుకింగ్స్ మెరుగుపడినట్లు తెలియజేశారు. కన్సల్టింగ్, ఏఐ సామర్థ్యాలను పటిష్టపరచుకోవడంతోపాటు గ్లోబల్ టాలెంట్‌పై పెట్టుబడులు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

మార్కెట్లు ముగిశాక ఫలితాలు వెలువడ్డాయి. అంతకుముందు విప్రో షేరు బీఎస్ఈలో 1.4 శాతం

# ఐటీలో ఆమెకు అగ్రపీఠం



**ఐ.టి. దిగ్గజ సంస్థ టి.సి.ఎస్. మే 1 నుంచి ఆర్తి సుబ్రహ్మణ్యానికి సి.ఓ.ఓ. బాధ్యతలు అప్పజెప్పింది. బహుశా దేశంలో ఐ.టి. రంగంలో సి.ఓ.ఓగా నియమితురాలైన మొదటి మహిళ ఆర్తినే కావొచ్చు. ఆమె పరిచయం.**

చిన్న చిన్న ఉద్యోగాలు, వర్తకాలు చేసే వారు కూడా 'వాకింగ్‌కి టైమ్ దొరకలేదు' అంటుంటారు. కాని టాటా సంస్థల్లో కీలకమైన బాధ్యతల్లో ఉంటూ వచ్చిన ఆర్తి సుబ్రహ్మణ్యం ఏ రోజూ వాకింగ్ మానేయరు. వాన వచ్చినా వరద ముంచెత్తినా వాకింగ్ చేయాల్సిందే. 'రోజుకు 10 నుంచి 12 కిలోమీటర్లు నడవాలని నా ప్రయత్నం. కనీసం ఆరు నుంచి ఎనిమిదైనా నడుస్తుంటాను. నడక ఆలోచనకు చోటు ఇస్తుంది. ఆరోగ్యకరమైన శరీరం, ఆరోగ్యకరమైన ఆలోచన విజయానికి దోహదం చేస్తాయి' అంటారామె. 58 ఏళ్ల ఆర్తి సుబ్రహ్మణ్యం 30 బిలియన్ డాలర్ల లావాదేవీలు ఉన్న దిగ్గజ ఐ.టి. సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' (టి.సి.ఎస్.)కు మే 1 నుంచి సి.ఓ.ఓ. (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)గా బాధ్యతలు స్వీకరించనున్నారు. సాధారణంగా మగవారే పై స్థానాల్లో ఉండే ఐ.టి. రంగంలో సి.ఓ.ఓ.గా మహిళ కనిపించడం అరుదు. టాటా సంస్థల్లో గాని, ఇతర ఐ.టి. దిగ్గజ సంస్థల్లోగాని ఇలా సి.ఓ.ఓ.స్థాయికి చేరిన స్త్రీలు బహు తక్కువ. అందుకే అందరూ అబ్బురంగా ఆర్తి వైపు చూస్తున్నారు.

**ట్రయినీగా చేరి.. అంచెలంచెలుగా ఎదిగి...**

ఆర్తి సుబ్రహ్మణ్యం మన వరంగల్ విద్యార్థి. వరంగల్ ఎన్.ఐ.ఐ.టి.లో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ చేసి అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాన్సాస్‌లో ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ చేశారు. 1989లో తన కెరీర్‌ని గ్రాడ్యుయేట్ ట్రయినీగా టాటాలో మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. దాదాపు టాటాలోని అన్ని కీలక సంస్థల్లో ముఖ్యహోదాల్లో పని చేశారు. మన దేశంలో పాస్‌పోర్ట్ డిజిటలైజేషన్ కోసం టాటా నిర్వహించిన ప్రాజెక్ట్‌లో చురుగ్గా పని చేశారు. టాటా ఏ.ఐ.జి.లో, అలాగే హెచ్.ఆర్‌లో చేస్తూ టాటా సన్స్‌లో ఎనిమిదేళ్లుగా గ్రూప్ చీఫ్ డిజిటల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. అక్కడి నుంచే టి.సి.ఎస్.కు సి.ఓ.ఓ.గా వస్తున్నారు.

**మిసెస్ ఫిక్సిట్**

ఆర్తి సుబ్రహ్మణ్యానికి సాటి ఉద్యోగులు 'మిసెస్ ఫిక్సిట్' అని సరదాగా పిలుచుకుంటారు. ఎందుకంటే ఏ సమస్య వచ్చినా దానికి ఆమె దగ్గర సమాధానం ఉంటుంది. సవాళ్లను స్వీకరించే ఆమె తత్త్వమే ఆమెను ఈ స్థాయికి చేర్చింది. అయితే ఆమెకు ఉద్యోగమే జీవితం కాదు. వారాంతం వచ్చిందంటే కచ్చితంగా బాలీవుడ్ సినిమా చూడాల్సిందే. అమితాబ్ బచ్చన్‌కు పెద్ద ఫ్యాన్. అలాగే పాటలు వింటారు. మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన పుస్తకాలు చదువుతారు. 'ఒక వ్యక్తి రాబోయే కాలంలో ఎక్కడ ఎలా ఉండాలో నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని చేరొచ్చు. అయితే టీమ్ మీతో ఉండి మీకు సహకరించాలి. మీరు టీమ్‌కి సహకరించాలి. అది జరిగిన పక్షంలో ఉద్యోగంలో ఒక్క క్షణం కూడా మీకు బోరు కొట్టదు' అంటారామె. టి.సి.ఎస్.కు ఐదేళ్ల పాటు సి.ఓ.ఓ.గా పని చేయనున్నారు ఆర్తి సుబ్రహ్మణ్యం. ఈ సమయంలో ఈ వార్త ఆ సంస్థ ఉద్యోగులకే కాదు ఐ.టి. రంగంలో పని చేస్తున్న స్త్రీలందరికీ స్ఫూర్తి



# సూర్య యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి.. రన్ టైమ్ ఎన్ని గంటలంటే?

కోలీవుడ్ సూపర్ స్టార్ సూర్య నటిస్తోన్న తాజా చిత్రం రెట్రో. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తుచన్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో బుట్టబొమ్మ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కంగువా తర్వాత సూర్య నటించిన మూవీ కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సూర్యకు చెందిన 2డీ ఎంటర్‌టెయిన్‌మెంట్, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్‌కు చెందిన స్టోన్ బెంచ్ సంస్థ కలిసి నిర్మిస్తున్నాయి

తాజాగా ఈ మూవీకి సంబంధించిన సెన్సార్ పూర్తయింది. ఈ చిత్రానికి యూ/ ఏ సర్టిఫికేట్ పొందినట్లు మేకర్స్ వెల్లడించారు. రెట్రో సినిమా నిడివి(రన్‌టైమ్) దాదాపు రెండు గంటల 48 నిమిషాలుగా ఉండనుంది. కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో వస్తోన్న ఈ సినిమా లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అభిమానులను అలరించనుంది. ఈ చిత్రంలో కరుణాకరన్, జోజూజార్జ్, సుజిత్ శంకర్, నాజర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం కార్మికుల దినోత్సవం సందర్భంగా మే డే రోజున తెరపైకి రానుంది.

# ఘనంగా నటి అభినయ పెళ్లి.. ఫోటో చూశారా?





కర్ణాటకు చెందిన నటి అభినయ తన చిరకాల ప్రియుడు, సన్నీ వర్మ (వేగేశ్న కార్తీక్)తో కలిసి వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. జూబ్లీహిల్స్‌లోని జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్‌లో ఏప్రిల్ 16న ఈ వేడుకు ఘనంగా జరిగింది. మార్చి 9న నిశ్చితార్థం జరిగింది. చాలా రోజులుగా ఆమె పెళ్లిపై ఎన్నో రూమర్స్ వచ్చాయి. సినీ ఇండస్ట్రీకి చెందిన వారినే పెళ్లి చేసుకోబుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ, అవన్నీ రూమర్స్ వరకే పరిమితం అయ్యాయి. 15 ఏళ్ల పాటు తాను ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకుని సన్నీ వర్మను ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు

'నేనింతే' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆమె సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, కింగ్, శంభో శివ శంభో వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా 'పని' అనే మలయాళ సినిమాలో ఆమె అద్భుతంగా నటించారని ప్రశంసలు కూడా దక్కాయి. అయితే, అందులో ఒక సీన్‌లో ఆమె బోల్డ్‌గా నటించడంతో దర్శకుడిపై విమర్శలు వచ్చాయి.

# త్వరలోనే విడిపోతారు.. తప్పకుండా విడాకులు తీసుకుంటామన్న హీరోయిన్.. కాకపోతే!



సోనాక్షి సిన్హా - జహీర్ ఇక్బాల్ . ప్రేమించుకున్నారు, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. కలిసి సంతోషంగా జీవిస్తున్నారు. ఈ సంతోషాన్ని చూసి కొందరు జనాలకు కళ్లు మండుతున్నాయి. కులమతాలకు అతీతమైనది ప్రేమ అని వీరు చాటి చెప్తుంటే వాళ్ల కడుపు మండిపోతోంది. ఆ కడుపు మంట చల్లార్చుకునేందుకు వీరి కాపురంలో నిప్పులు పోసేందుకు ప్రయత్నిస్తున్నారు. వీళ్లు విడిపోవాలని ఎదురుచూస్తున్నారు. ఏ పోస్టు పెట్టినా విడాకుల గురించే కామెంట్లు చేస్తున్నారు.

## కచ్చితంగా విడాకులు తీసుకుంటాం


తాజాగా ఆమె పోస్ట్ కింద ఓ వ్యక్తి మీరు విడాకులు తీసుకునే రోజు దగ్గర్లోనే ఉంది అని శపించాడు. అది చూసిన సోనాక్షికి సహనం చచ్చిపోయింది. అవునా.. ముందు మీ అమ్మానాన్నకు విడాకులు అవనీ.. తర్వాత కచ్చితంగా మేము తీసుకుంటాం. ఒట్టు అని వ్యంగ్యంగా రిప్లై ఇచ్చింది. అది చూసిన జనాలు.. ఇలాంటివాళ్లకు ఇలాగే గడ్డిపెట్టాలని సోనాక్షిని సపోర్ట్ చేస్తున్నారు. సోనాక్షి, జహీర్ ఇక్బాల్ ఏడేళ్లపాటు ప్రేమించుకున్నారు. 23 జూన్, 2024న పెళ్లి చేసుకున్నారు. అప్పటినుంచి వీరిపై ట్రోలింగ్ జరుగుతూనే ఉంది.

## ట్రోలింగ్‌పై హీరోయిన్ తండ్రి ఫైర్

దీనిపై సోనాక్షి తండ్రి శతృఘ్న సిన్హా స్పందిస్తూ.. పనీపాటా లేక ఖాళీగా తిరుగుతున్న అందరికీ ఇదొక్కటే పనుంది. నా కూతురు రాజ్యాంగవిరుద్ధంగా, చట్టాన్ని అతిక్రమించే విధంగా ఏ తప్పూ చేయలేదే? పెళ్లనేది ఇద్దరు వ్యక్తులు తీసుకునే నిర్ణయం. వారి మధ్యలోకి దూరేందుకు ఎవరికీ అర్హత లేదు. వాళ్లను విమర్శించేవాళ్లకు నేనొక్కటే చెప్పదల్చుకున్నా.. వెళ్లి మీ పని చూసుకోండి.. మీ జీవితాన్ని ముందు చక్కదిద్దుకోండి అని చెప్పకొచ్చాడు.



# అందుకే దూరంగా ఉన్నా.. క్షమాపణలు చెప్పిన నజ్రియా



**తాను మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నజ్రియా తెలిపారు. అందుకే కొంతకాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నట్లు తెలిపారు.**

గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా . దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని, త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ నోట్ విడుదల చేశారు.

"నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్‌లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్‌లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్‌లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను" అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్‌ను సమంత లైక్ చేశారు.

సమంత 'సిటడెల్'.. సీజన్2 రద్దు చేసిన అమెజాన్.. కారణమిదే

రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజ్రియా. తర్వాత ఫహద్ ఫాజిల్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నా



# సమంత 'సిటడెల్'.. సీజన్2 రద్దు చేసిన అమెజాన్.. కారణమిదే

**సిటడెల్ ఇండియన్, ఇటాలియన్ వెర్షన్‌లను రద్దు చేస్తున్నట్లు అమెజాన్ ప్రకటించింది.**

వరుణ్ ధావన్, సమంత జంటగా నటించిన యాక్షన్ థ్రిల్లింగ్ వెబ్‌సిరీస్ 'సిటడెల్: హనీబన్నీ' . ప్రియాంక చోప్రా, రిచర్డ్ మ్యాడెన్ నటించిన వెబ్ సిరీస్‌కి ఇండియన్ వెర్షన్‌గా ఇది రూపొందిన విషయం తెలిసిందే. దీని పార్ట్ 2 కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సిరీస్ అభిమానులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. దీని సీజన్2ను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ప్రియాంక నటించిన సిటడెల్ ఆధారంగానే ఇండియన్ వెర్షన్, ఇటాలియన్ వెర్షన్‌లు రూపొందాయి. తాజాగా ఈ రెండింటి కొనసాగింపులను రద్దు చేశారు. బదులుగా వీటిని మాతృకలో విలీనం చేయనున్నారు. ఈవిషయంపై అమెజాన్ ప్రతినిధులు స్పష్టత నిచ్చారు. "సిటడెల్: హనీబన్నీ, సిటడెల్: డయానా తదుపరి సీజన్లను నిలిపివేసి.. వాటి కొనసాగింపు కథలను మాతృకలో విలీనం చేస్తున్నాం. ఈ సిరీస్ అన్ని భాషల్లోనూ అద్భుతమైన విజయం సొంతం చేసుకుంది. ఇది ఓ భావోద్వేగ ప్రయాణం. మాతృకను మరింత గొప్పగా తెరకెక్కించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. ఇక ప్రియాంక నటిస్తోన్న 'సిటడెల్ పార్ట్2' 2026లో విడుదల కానున్నట్లు చెప్పారు.

**నెక్లెస్‌తో వార్తల్లో నిలిచిన ఖుషి కపూర్.. రిలేషన్‌షిప్ కన్ఫార్మ్ చేసినట్లేనా..?**

యాక్షన్ థ్రిల్లింగ్ నేపథ్యంలో ఈ వెబ్‌సిరీస్‌లు రూపొందాయి. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇండియన్ వెర్షన్ కూడా గొప్ప ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. వ్యూస్ పరంగా ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో వరుణ్ ధావన్ దీని సీజన్2 గురించి మాట్లాడుతూ.. మేకర్స్ ఈ సిరీస్ పార్ట్ 2ను సినిమాగా తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. అయితే తాజాగా అమెజాన్ దీన్ని రద్దు చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

# డబ్బులు అవసరం అంటే డైరెక్ట్‌గా అడుగుతా: మంచు లక్ష్మీ ట్వీట్



టాలీవుడ్ నటి, మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మీ సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్ గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పోస్ట్ వాటిని ఎవరూ నమ్మవద్దని అభిమానులను, సన్నిహితులను కోరింది. తనకు డబ్బులు అవసరమైతే డైరెక్ట్‌గా అడుగుతానని తెలిపింది. సోషల్ మీడియాలో ఎవరినీ నేను డబ్బులు అడగనని ట్వీట్ చేసింది. ఇలాంటి వాటి పట్ల దయచేసి అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరింది. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా వెల్లడించింది. కాగా.. మంచు లక్ష్మీ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీకి సంబంధించిన పోస్టులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో అప్రమత్తమైన మంచు లక్ష్మీ వెంటనే ట్విటర్ ద్వారా అభిమానులను, సన్నిహితులను అలర్ట్ చేస్తూ ట్వీట్ చేసింది. చివరికీ నా మొబైల్ నంబర్ కూడా హ్యాకర్స్ గుర్తించారని ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఆఫ్రికా దేశం నైజీరియాకు చెందిన సైబర్ కేటుగాళ్లు ఈ హ్యాకింగ్‌కు పాల్పడినట్లు తెలుస్తోంది. కాగా.. మంచు లక్ష్మీ ఇటీవలే హైదరాబాద్‌లో గ్రాండ్ ఫ్యాషన్ షో నిర్వహించింది. టీచ్ ఫర్ ఛేంజ్ పేరిట నిర్వహించిన ఈ ఈవెంట్‌లో పలువురు టాలీవుడ్ సినీతారలు హాజరైన సందడి చేశారు. ఆమె తమ్ముడు మంచు మనోజ్ సైతం ఈవెంట్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరలైన సంగతి తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే మంచు లక్ష్మీ చివరిసారిగా మలయాళ యాక్షన్ థ్రిల్లర్ మాన్‌స్టర్‌లో కనిపించింది. ఇందులో మోహన్‌లాల్, హనీ రోజ్, జానీ ఆంటోనీ, జగపతి బాబు కూడా అతిథి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆమె మెడికల్ సైకలాజికల్ థ్రిల్లర్ దక్ష - ది డెడ్లీ కాన్‌స్పిరసీలో కనిపించనుంది. వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రంలో సముద్రఖని, విశ్వంత్, చిత్ర శుక్లా, మహేశ్, వీరేన్ తంబిదొరై కూడా నటించారు.

## మా లక్ష్యం 300 పరుగులు కాదు: ఇషాన్ కిషన్



**300 పరుగుల మార్కు మీద తనకు కానీ, తన సహచరులకు కానీ పెద్దగా ఆసక్తి లేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్లు, రికార్డులు, గణాంకాల కన్నా జట్టు విజయానికే ప్రాధాన్యమని చెబుతున్నాడు.**

పొట్టి ఫార్మాట్ అంటేనే పరుగుల ప్రవాహానికి పేరు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్‌లో గత సీజన్ నుంచి మరింతగా దూకుడు మంత్రాన్ని జపిస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో 300 పరుగుల మార్కును సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ అందుకోవాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ తనకు కానీ, తన సహచరులకు కానీ, దాని మీద పెద్దగా ఆసక్తి లేదని హైదరాబాద్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్లు, రికార్డులు, గణాంకాల కన్నా... తాను జట్టు విజయానికే ప్రాధాన్యమని చెబుతున్నాడు. తాము 300 పరుగుల మార్కు గురించి అసలు ఆలోచించడం లేదని ఇషాన్ కిషన్ పేర్కొన్నాడు.

'ఛేజింగ్ చేస్తున్నప్పుడు, మనముందు ఒక లక్ష్యం ఉంటుంది. కానీ ముందుగా బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఆ అవకాశం ఉండదు. మొదటి ఆరు ఓవర్ల తర్వాతే ఎంత స్కోర్ చేయవచ్చో అని ఓ అంచనాకు రాగలము. అందుకే నేను రికార్డుల విషయంలో పెద్దగా దృష్టి పెట్టను. జట్టు విజయానికే ప్రాధాన్యం ఇస్తాను. కానీ మ్యాచ్‌లో మంచి ఆరంభం వస్తే... పెద్ద స్కోర్ సాధించడం మీద కూడా దృష్టి పెట్టి ఆడొచ్చు' అని ఇషాన్ ఓ షోలో అన్నాడు.

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తన మొదటి మ్యాచ్‌ను రాజస్థాన్ రాయల్స్ తో ఆడింది. ఆ మ్యాచ్‌లో హైదరాబాద్ 286 పరుగుల భారీ స్కోర్ సాధించింది. రాజస్థాన్ 242 పరుగులకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 45 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత జరిగిన మ్యాచుల్లో హైదరాబాద్ వరుస ఓటములను మూటగట్టుకుంది. అలాగే ఇషాన్ కిషన్ కూడా విఫలమయ్యాడు. సెంచరీ తర్వాత అయిదు మ్యాచుల్లో కలిపి కేవలం 30 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

## వారి క్రియేటివిటీ చూసి నవ్వుకుంటున్నా: అర్‌షదీప్ సింగ్



**ఈ ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ పేసర్ అర్‌ష్‌దీప్ సింగ్ ఆశించిన మేరకు రాణించలేకపోతున్నాడు. దీంతో నెటిజన్లు అతడిపై ట్రోలింగ్ చేస్తున్నారు.**

ఫాస్ట్ బౌలర్ అర్‌ష్‌దీప్ సింగ్ ఐపీఎల్‌లో చాలా కాలంగా పంజాబ్ కింగ్స్ కు ఆడుతున్నాడు. తక్కువ కాలంలో ఆ జట్టులో ప్రధాన ఆటగాడిగా మారిపోయాడు. కానీ, గతేడాది మెగా వేలానికి ముందు అర్‌ష్‌దీప్‌ను పంజాబ్ రిటైన్ చేసుకోలేదు. మెగా వేలంలో మాత్రం ఇతర ఫ్రాంఛైజీలతో పోటీపడి రూ.18 కోట్ల భారీ ధరకు అర్‌ష్‌దీప్‌ను పంజాబ్ తిరిగి దక్కించుకుంది. అయితే, ఈ సీజన్‌లో అతను ఆశించిన మేరకు రాణించలేకపోతున్నాడు. ఇప్పటి వరకు ఆరు మ్యాచ్‌లు ఆడి 8 వికెట్లు పడగొట్టినా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ధరకు తగ్గట్టుగా ప్రదర్శన చేయట్లేదని నెటిజన్లు అర్‌ష్‌దీప్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. నెట్టింట జరుగుతున్న ట్రోలింగ్‌పై ఈ పేసర్ స్పందించాడు. కెరీర్‌లో ఎన్నో ఎత్తు పల్లాలను చూశానని, తనపై జరుగుతున్న ట్రోల్స్, నెటిజన్ల క్రియేటివిటీ చూసి నవ్వుకుంటున్నానని పేర్కొన్నాడు.

'నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. చాలా తక్కువ కాలంలో అత్యుత్తమ, అధమ దశలను చూశా. కానీ, ఈ ట్రోల్స్ చూసి చాలా ఎంటర్‌టైన్ అవుతున్నాను. వారి (నెటిజన్లు) క్రియేటివిటీ మీమ్స్‌ని చూసి నవ్వుకుంటున్నా. ఎప్పుడైనా ఉపయోగపడతాయని నేను ఈ మీమ్స్, మెసేజ్‌లను ఇంతకు ముందు సేవ్ చేసుకునేవాడిని. కానీ, ఇప్పుడొస్తున్న మీమ్స్, ట్రోల్స్ అర్థం లేనివిగా మారిపోయాయి. అయినప్పటికీ.. నెటిజన్ల క్రియేటివిటీని ఆస్వాదిస్తున్నా. పంజాబ్ జట్టుతో నాకు గత ఏడు సంవత్సరాలుగా అనుబంధం ఉంది. జట్టులో ఒక సంవత్సరం గడిపిన తర్వాత నాకు పెద్ద బాధ్యత అప్పగించినట్లు భావించడం ప్రారంభించా. చాలా తక్కువ సమయంలోనే మంచి ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నా. కీలకమైన దశల్లో నేను గందరగోళానికి గురికాను. ఎందుకంటే ఆ సమయంలో ప్రణాళిక సరిగ్గా అమలు కాకపోతే జట్టు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంది' అని అర్‌ష్‌దీప్ పంజాబ్ కింగ్స్ యూట్యూబ్ ఛానల్‌తో అన్నాడు.

# ముంబై చేతిలో సన్ రైజర్స్ చిత్తు.

**సొంత మైదానంలో ముంబయి ఇండియన్స్ సత్తా చాటింది. వాంఖడే వేదికగా సన్‌రైజర్స్‌హైదరాబాద్‌తో జరిగిన పోరులో ముంబయి 4 వికెట్ల తేడాతో నెగ్గింది.**





ముంబయి: ఐపీఎల్ 18 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదో ఓటమి చవిచూసింది. వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్‌పై ముంబయి ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 18.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో విల్ జాక్స్ (36; 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), ర్యాన్ రికెల్టన్ (31; 23 బంతుల్లో 5 ఫోర్లు), రోహిత్ శర్మ (26; 16 బంతుల్లో 3 సిక్స్‌లు), సూర్యకుమార్ యాదవ్ (26; 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), హార్దిక్ పాండ్య (21; 9 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్ 3, ఎషాన్ మలింగ 2, హర్షల్ పటేల్ ఒక వికెట్ తీశారు. ముంబయికి ఇది వరుసగా రెండో విజయం. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన విల్ జాక్స్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్.. ముంబయి బౌలర్ల ధాటికి 162 పరుగులకే పరిమితం అయింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (40; 28 బంతుల్లో 7 ఫోర్లు), హెన్రిచ్ క్లాసెన్ (37; 28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మాత్రమే రాణించారు. ట్రావిస్ హెడ్ (28; 29 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డాడు. ఇషాన్ కిషన్ (2) సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగాడు. నితీశ్ కుమార్ రెడ్డి (19) పరుగులు చేశాడు. చివర్లో అనికేత్ వర్మ (18*; 8 బంతుల్లో 2 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. ముంబయి బౌలర్లలో విల్ జాక్స్ 2, హార్దిక్ పాండ్య, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

ఇన్నింగ్స్ తొలి బంతికే జీవదానం అందుకున్న ఓపెనర్ అభిషేక్ దూకుడుగా ఆడాడు. నిలకడగా బౌండరీలు బాదాడు. దీపక్ చాహర్ వేసిన ఐదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లు కొట్టాడు. ఈ క్రమంలో ఏడు ఓవర్లకు హైదరాబాద్ 53/0తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ, హార్దిక్ పాండ్య బంతి అందుకున్నప్పటి నుంచి సన్‌రైజర్స్ పరుగుల వేగం నెమ్మదించింది. హార్దిక్.. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్‌లో అభిషేక్‌ను వెనక్కి పంపాడు. ఆ వెంటనే విల్ జాక్స్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ స్టంపౌటయ్యాడు. ట్రావిస్ హెడ్ క్రీజులో ఉన్నా బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. హెడ్‌ను జాక్స్ ఔట్ చేశాడు. నితీశ్ కూడా దూకుడుగా ఆడలేకపోయాడు. దీంతో 1116 ఓవర్ల మధ్య 37 పరుగులే వచ్చాయి. 17వ ఓవర్‌లో నితీశ్‌ను బౌల్ట్ పెవిలియన్‌కు పంపాడు. దీపక్ చాహర్ వేసిన 18 ఓవర్‌లో క్లాసెన్ వరుసగా 6, 4, 4, 6 బాదేయడంతో స్కోరు బోర్డులో కదలిక వచ్చింది. దూకుడు మీదున్న క్లాసెన్‌ను బుమ్రా క్లీన్‌బౌల్డ్ చేశాడు. హార్దిక్ వేసిన చివరి ఓవర్‌లో అనికేత్ రెండు సిక్స్‌లు, కమిన్స్ (8*) ఒక సిక్స్ బాదడంతో స్కోరు 160 దాటింది.

# స్వర్ణంతో శుభారంభం



న్యూఢిల్లీ: భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా 2025 సీజన్‌ను స్వర్ణ పతకంతో శుభారంభం చేశాడు. దక్షిణాఫ్రికాలో జరిగిన పాచెఫ్‌స్ట్రూమ్ ఇన్విటేషనల్ ట్రాక్ ఈవెంట్‌లో 27 ఏళ్ల నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ఆరుగురు పోటీపడ్డ ఈ ఈవెంట్‌లో నీరజ్ జావెలిన్‌ను 84.52 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. డూ స్మిట్ (దక్షిణాఫ్రికా; 82.44 మీటర్లు) రజతం, డంకన్ రాబర్ట్‌సన్ (దక్షిణాఫ్రికా; 71.22 మీటర్లు) కాంస్యం సాధించారు.

నీరజ్ పాల్గొన్న ఈ మీట్‌కు వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ చాలెంజర్ ఈవెంట్‌గా గుర్తింపు ఉంది. దిగ్గజం జాన్ జెలెజ్నిను కొత్త కోచ్‌గా నియమించుకున్నాక నీరజ్ పోటీపడ్డ తొలి టోర్నీలో టాప్ ర్యాంక్‌లో నిలువడం విశేషం. నీరజ్ తదుపరి మే 16వ తేదీన జరిగే దోహా డైమండ్ లీగ్ మీట్‌లో, ఆ తర్వాత మే 24న పంచ్‌కులాలో జరిగే నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో టోర్నీలో పోటీపడతాడు.

2020 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం నెగ్గి చరిత్ర సృష్టించిన నీరజ్... 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం కైవసం చేసుకున్నాడు. 2022 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రజతం సొంతం చేసుకున్న నీరజ్... 2023 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో విశ్వవిజేతగా అవతరించాడు.

# ఫోర్త్ అంపైర్‌తో వాగ్వాదం.. ఢిల్లీ బౌలింగ్ కోచ్‌కు భారీ జరిమానా

**దిల్లీ బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్‌కు బీసీసీఐ భారీ జరిమానా విధించింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత పెట్టింది. కారణమేంటంటే..?**



ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో ఉత్కంఠ పోరు జరిగింది. ఈ లీగ్ టోర్నీ లో నాలుగేళ్ల తర్వాత మళ్లీ సూపర్ ఓవర్ అవసరం కాగా.. ఆ రసవత్తర సమరంలో రాజస్థాన్‌ను ఓడించి అద్భుత విజయాన్ని అందుకుంది దిల్లీ క్యాపిటల్స్ అయితే, ఈ మ్యాచ్ సమయంలో దిల్లీ బౌలింగ్ కోచ్, మాజీ క్రికెటర్ మునాఫ్ పటేల్ , ఫోర్త్ అంపైర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ప్రవర్తనకు గానూ మునాఫ్‌పై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది.

క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించినందుకు గానూ దిల్లీ బౌలింగ్ కోచ్‌కు జరిమానా విధిస్తున్నట్లు బీసీసీఐ (BCCI) ఓ ప్రకటనలో వెల్లడించింది. మ్యాచ్ ఫీజులో 25శాతం కోతతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ ఇస్తున్నట్లు తెలిపింది. దీన్ని లెవల్ 1 నేరంగా పరిగణించింది. ఈ ఉల్లంఘనలపై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయమని చెప్పింది. ఈ జరిమానాకు కారణమేంటో బీసీసీఐ పేర్కొనలేదు కానీ.. అంపైర్‌తో వాగ్వాదం వల్లే బోర్డు ఈ చర్యలు తీసుకుని ఉండొచ్చని తెలుస్తోంది. తన తప్పిదాన్ని మునాఫ్ ఒప్పుకొని మ్యాచ్ రిఫరీ నిర్ణయాన్ని అంగీకరించినట్లు బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది.

### ఏం జరిగిందంటే..?

బుధవారం రాత్రి రాజస్థాన్ తో జరిగిన మ్యాచ్ మధ్యలో డ్రింక్స్ బ్రేక్‌లో తమ ఆటగాళ్లకు మెసేజ్ ఇచ్చేందుకు దిల్లీ రిజర్వ్ ఆటగాడిని మైదానంలోకి వెళ్లమని మునాఫ్ పటేల్ చెప్పాడు. అయితే అతడిని బౌండరీ లైన్ వద్ద ఉన్న ఫోర్త్ అంపైర్ అడ్డుకున్నాడు. ఈ క్రమంలోనే అక్కడి అంపైర్‌తో మునాఫ్ వాగ్వాదానికి దిగాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఈ కారణం వల్లే బీసీసీఐ జరిమానా విధించినట్లు తెలుస్తోంది.

# ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ప్రయత్నాలు.. ఆ వ్యాపారవేత్తతో జాగ్రత్త!

**ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ప్రయత్నాలు చేస్తున్న హైదరాబాద్ వ్యాపారవేత్త**
**అప్రమత్తమైన బీసీసీఐ అవినీతి నిరోధక భద్రతా విభాగం**
**ఫ్రాంచైజీలు, ప్లేయర్లు, సహాయక సిబ్బందికి హెచ్చరికలు జారీ**




**హైదరాబాద్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)పై మరోసారి నీలినీడలు కమ్ముకుంటున్నట్లు కనిపిస్తున్నాయి. మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లుగా సాగుతున్న లీగ్ 18వ సీజన్‌లో ఫిక్సింగ్ జరిగే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో... భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఐపీఎల్ ఆడుతున్న ప్లేయర్లు, జట్ల యజమానులు, సహాయక సిబ్బంది, కామెంటేటర్లకు బీసీసీఐ కీలక సూచనలు చేసింది. ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ లీగ్‌గా గుర్తింపు పొందిన ఐపీఎల్‌లో ఫిక్సింగ్ జరిగే ఆస్కారముందని లీగ్ తో సంబంధం ఉన్న వారందరికీ బోర్డు హెచ్చరికలు జారీ చేసింది.

హైదరాబాద్‌కు చెందిన ఓ బడా వ్యాపార వేత్త దీనికి గట్టిగా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని బీసీసీఐ అవినీతి నిరోధక భద్రతా విభాగం (ఏసీఎస్‌యూ) సూచించింది. ఆటగా ళ్లు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, జట్టు యజమానులు, వ్యాఖ్యాతలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ప్లేయర్లతో పాటు వారి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మెలుగుతూ వారికి ఖరీదైన బహుమతులు ఇవ్వడం ద్వారా వారిని ఆకర్షించుకునే ప్రయత్నాలు జరగొచ్చని ఏసీఎస్‌యూ ఆందోళన వ్యక్తం చేసింది.

ఆ వ్యా పారవేత్తకు బుకీలు, పంటర్లతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని కూడా సమాచారం. అతడు గతంలోనూ ఇలాంటి అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డాడని... ఈనేపథ్యంలో ఐపీఎల్‌తో ప్రత్య క్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఏసీఎస్‌యూ హెచ్చరించింది. ఎవరైనా ఖరీదైన బహుమతులు, నగలు ఇవ్వజూపితే తమకు తెలియ పరచాలని స్పష్టం చేసింది. అభిమానిగా నటిస్తూ తరచూ ఆటగాళ్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించడం అతడికి అలవాటని... అది వీలు పడకపోతే ప్లేయర్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు, బంధువుల ద్వారా కూడా ప్రయత్నాలు చేస్తాడని బీసీసీఐ హెచ్చరించింది. విదేశాల్లో ఉండే వారిని సైతం దీనికోసం సంప్రదిస్తాడని.. సామాజిక మాధ్యమాల్లోనో అప్రమత్తంగా ఉండాలని సూచించింది.